

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

8 పేజీలు | మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com



కుంగిన కాళేశ్వరం.. ప్రశ్నార్థకంగా రబీ సాగు..?

- ప్రాజెక్ట్‌లో నీటి నిలువ చేయొద్దంటున్న నిపుణులు
- మంచిర్యాల జిల్లాలో రబీ సాగుపై ప్రభావం
- ఆందోళనలో ఆయకట్టు రైతులు

7లో...



పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

- నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి అశిష్ సంగ్వాన్
- సారంగాపూర్ మండలంలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

8లో...

ఎన్నికల ప్రచారంలో ఉద్రిక్తత

- బీఆర్‌ఎస్, బీఎస్‌పీ వర్గాల మధ్య వాగ్వివాదం
- న్యాయం కోసం పోలీసుస్టేషన్ ముందు ఆర్‌ఎస్‌పీ బైఠాయింపు
- ఇరుపార్టీల ఫిర్యాదుతో ఇద్దరు ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు పలువురిపై కేసు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో ఆదివారం రాత్రి ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. రెండు పార్టీల మధ్య జరిగిన వైరం అర్ధరాత్రి వరకు కొనసాగింది. బీఎస్‌పీ వర్గాలు తెలిపిన ప్రకారం స్థానిక విజయబస్తీ చౌరస్తాలో ఆదివారం రాత్రి ఏడు గంటల సమయంలో బీఎస్‌పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతున్నారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రచార వాహనం మీటింగ్‌కు కొద్ది దూరంలోనే నిలిపి పెద్ద శబ్దంతో ప్రచారం చేస్తుండడంతో పదే పదే ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆ వాహన డ్రైవర్‌కు అక్కడి నుండి వెళ్లిపోవాలని విజ్ఞప్తి చేశారు. అయినా వెళ్లకపోవడంతో అక్కడే ఉన్న బీఆర్‌ఎస్, బీఎస్‌పీ వర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అయినా పోలీసులు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేయకుండా చోద్యం చూస్తున్నారని ఆరోపిస్తూ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అక్కడి నుండి పోలీసుస్టేషన్ వరకు ర్యాలీగా వచ్చి పోలీసు స్టేషన్ ముందు బైఠాయించారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎక్కువ సంఖ్యలో బీఎస్‌పీ కార్యకర్తలు తరలిరావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫిర్యాదు చేస్తే తాము చర్య తీసుకుంటామని కాగజ్‌నగర్ డీఎస్‌పీ కరుణాకర్, టౌన్ సీఐ బి స్వామి నచ్చచెప్పినా ఆర్‌ఎస్‌పీ వినలేదు. వెంటనే వారి మీద చర్య తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బీఎస్‌పీ నాయకుల ఫిర్యాదుతో రాత్రి 11 గంటలకు పోలీసులు బీఆర్‌ఎస్ నాయకుల మీద కేసు నమోదు చేసినట్లు ఎఫ్‌ఐఆర్ కాపీ అందించడంతో ఆర్‌ఎస్‌పీ ఆందోళన విరమించారు.

రెండు పార్టీల నాయకులపై కేసులు నమోదు



కాగా పోలీసులు ఇరు పార్టీల నాయకులు ఫిర్యాదుతో పలువురిపై కేసులు నమోదు చేశారు. తనను గొంతు నులిమి చంపే ప్రయత్నం చేశారని బీఎస్‌పీ నాయకుడు సయ్యద్ ఫయీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పతో పాటు ఆ పార్టీ నాయకులు కోనేరు ఫణి, కోనేరు వాసు, లలిత్, అన్షుమన్, అలీంలపై పోలీసులు కేసు నమోదు చేశారు. అదేవిధంగా బీఎస్‌పీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు పలువురు తనను చంంపుతానని బెదిరింపులకు పాల్పడ్డారని బీఆర్‌ఎస్ ప్రచార వాహనం డ్రైవర్ అలీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఎస్‌పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు ఆయన కుమారుడు ఆర్‌ఎస్ పుణీత్, నాయకులు ఎండి షబ్బీర్, షేక్‌చాంద్, పి తిరుపతి, ముతాఫిజ్, అర్షద్‌హుస్సేన్, యూస్‌మాన్, తన్నీరు పోచం, దుర్గం ప్రవీణ్, ఓమాన్, సల్మాన్, మజీద్, నజీద్‌లపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ బి స్వామి తెలిపారు.

గెలుపెవరిదీ..?

- అభ్యర్థుల బలాలు.. బలహీనతలపై ప్రధాన చర్చ
- ఏ నలుగురు కలిసినా ఎన్నికలపైనే ముచ్చట
- క్షేత్రస్థాయి పరిస్థితులపై అభ్యర్థుల సొంత సర్వేలు
- పల్లె, పట్టణాల్లో సాగుతున్న ముమ్మర ప్రచారం

మరో పక్షం రోజుల్లో పోలింగ్ జరగనుంది. అభ్యర్థులు ముమ్మర ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గడపగడపకు వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఈ క్రమంలో జనం ఎవరికి ఆదరిస్తారు..? ఎవరు గట్టెక్కుతారు..? ఓటమి చవిచూసేది ఎవరు..? ఎవరి బలాలు..బలహీనతలు ఏమిటీ అనే అంశంపై ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రధాన చర్చ జరుగుతోంది. పల్లె, పట్టణాల్లో ఏ నలుగురు కలిసినా ఎన్నికల ముచ్చటపైనే మాట్లాడటం కనిపిస్తోంది. ముఖ్యంగా ఆయా పార్టీలతో పాటు అభ్యర్థులు సైతం సొంత సర్వేలు చేయిస్తున్నారు. ఇందుకు కొంత మంది వ్యక్తులను నియమించి గ్రామాలు, పట్టణాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుంటున్నారు. ఎన్నికలకు మరో పక్షం రోజులు మాత్రమే సమయం ఉండటంతో అభ్యర్థులు తీరికలేని ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మరోవైపు ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇప్పటికే ప్రలోభాల పర్వం ప్రారంభమైనట్లు తెలుస్తోంది.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటోంది. ఒకరికంటే ఒకరు ముమ్మర ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రధాన పార్టీలతో పాటు పలువురు స్వతంత్రులు పోటీలో నిలిచేందుకు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నెల 15వ తేదీ తర్వాత ఎవరు బరిలో ఉంటారో తేలిపోనుంది. మరోపక్క ఆయా పార్టీల అభ్యర్థులు ఊరూరా..గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. చేసిన అభివృద్ధిపై అధికార పార్టీ అభ్యర్థులు చెబుతుండగా.. ఎలాంటి అభివృద్ధి లేదని..గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు చెబుతున్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ప్రధాన పార్టీలు గెలిచేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నాయి. ఇందులో భాగంగా సర్వే సంస్థలు కాకుండా కొందరు అభ్యర్థులు సొంతంగా

మిగతా..2లో...

మతోన్మాద బీజేపీని ఓడించండి

- లౌకిక ప్రజాస్వామ్య సామాజిక శక్తులను గెలిపించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి



నవతెలంగాణ-జన్నారం

మతోన్మాద బీజేపీని ఓడించి, లౌకిక ప్రజాస్వామ్య, సామాజిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30న రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగుతున్నాయని, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో

మిగతా..2లో...

నవతెలంగాణ
ఆదిలాబాద్
మంగళవారం నవంబర్ 14, 2023

ఎక్సైజ్ అధికారుల దాడులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలం బోడేపల్లి గ్రామంలో సోమవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో నాటుసారా తయారీకి వినియోగించే 40 కిలోల బెల్లం, 20 కిలోల పటికను స్వాధీనం చేసుకొని తుయాల తుకారాంపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు. అదేవిధంగా అందవెల్లి గ్రామంలో గుండా భీమయ్య కిరాణా దుకాణంలో తనిఖీ చేయగా 17 ఓసీ క్వార్టర్ బాటిళ్లు దొరికినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐ స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.



'యువతకు బీఆర్ఎస్ అన్యాయం చేసింది'



నవతెలంగాణ-కోటపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం యువకులకు తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ యువజన నాయకుడు గడ్డం వంశి అన్నారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశి ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల యువకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 9 సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఫల్యాలను ఎండ కట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని యువకులందరూ కాంగ్రెస్ వైపే ఉండాలని అన్నారు. కాంగ్రెస్ హయాంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని, యువకులు ఎవరు అధైర్య పడద్దని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఇసుక దోపిడీతో కోట్లు కూడాపెట్టుకున్నారని అన్నారు. ఇసుక మాఫియా, భూ కబ్జాలు, రౌడీయిజంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారని ఈ రౌడీయిజం పోవాలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండలం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు దొబ్బల సంపత్, పలు గ్రామాల యువకులు పాల్గొన్నారు.

అరచకాల ఎమ్మెల్యేకు గుణపాఠం చెప్పాలి



నవతెలంగాణ-కాసిపేట

సర్పంచులు అందరూ ఏకమై ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ వేముల కృష్ణ, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు సాపట్ శంకర్ అన్నారు. సోమవారం కాసిపేట ప్రెస్ క్లబ్‌లో ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన సోమ గూడెం(కె), మామిడిగూడెం, కొండాపూర్ సర్పంచులు సాపట్ శంకర్, లావుడియా సంపత్, మక్కల శ్రీనివాస్‌లతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల కృష్ణ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే చిన్నయ్య అరచకాలతో ఇన్నాండ్లు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని అన్నారు. సర్పంచులపై అనేక కేసులను పెట్టించి ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. అధికార పార్టీలో ఉండి సైతం అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని, కేసుల పేరిట ఎమ్మెల్యే తమను ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా, బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. పదేండ్లుగా తమ సమస్యలు చెప్పుకోవాడానికి వెళ్తే ఎమ్మెల్యే ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఎప్పుడు తమను చులకనగా చూసేవాడని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారం తీసుకొచ్చి బహుమతి ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పార్వతి మల్లేష్, నాయకులు అప్పని శ్రీనివాస్ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చిన తరువాత గ్యాస్, కూరగాయలు, ఉల్లిగడ్డ ధరలను విపరీతంగా పెంచిందన్నారు. మరోపక్క ప్రజలను విడగొట్టడం కోసం మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతుందని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకుండా కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించి ఎన్నికల్లో గెలిచి ప్రజల నడ్డి విరచాలని ప్రయత్నం చేస్తుందన్నారు. మండల ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సాగు భూములు, ఇంటి స్థలాలు, పోడు భూములకు హక్కుపత్రాలు, చదువుకున్న యువతకు ఉద్యోగాలు, ప్రభుత్వ వైద్యం ప్రజలందరికీ అందించాలని పార్టీ పోరాటం చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ప్రజలు ఓటును వినియోగించుకోవాలని కోరారు. బీజేపీ మోసపూరిత వాగ్దానాలను నమ్మొద్దన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు దాసరి రాజేశ్వరి, మండల కార్యదర్శి కనికరపు అశోక్, నాయకులు కొండ గొర్ల లింగన్న, కే.బుచ్చన్న, మగ్గిడి జయ, విజయ, డి లక్ష్మి, ప్రమీల, భూమక్క, సుశీల, వెన్నెల, మల్లేశ్వరి పాల్గొన్నారు

సిర్పూరులో పోలీసు అధికారులను మార్చండి

- అదనపు పోలీసు బలగాలను రప్పించండి
- ఎన్నికల కమిషన్‌కు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విజ్ఞప్తి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు నియోజకవర్గంలో అరాచకాలు జరుగుతున్నాయి. ఇక్కడి ప్రతిపక్షాల గొంతు నొక్కి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి రానున్న ఎన్నికలలో మళ్లీ గెలిచేందుకు స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కుట్రలు చేస్తున్నారు. ఇక్కడి పోలీసు అధికారులు వారికి సహకరిస్తున్నారం'టూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 26 ఏళ్ల పాటు పోలీసు శాఖలో అత్యున్నత స్థాయిలో ఉద్యోగం చేసి వేలాది మంది మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలిపి దేశ, రాష్ట్ర ప్రజలకు సేవలందించిన తానే న్యాయం కోసం పోలీసుస్టేషన్ ముందు ధర్నా చేయాల్సి వచ్చిందంటే ఇక్కడ శాంతిభద్రతలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతోందని అన్నారు. ఎమ్మెల్యే అనుచరులు దాడి చేశారని తాము ఫిర్యాదు చేస్తే తమకు ఎఫ్ఐఆర్ కాపీ ఇచ్చేందుకు పోలీసులు మూడున్నర గంటలు సమయం తీసుకుంటే, ఎమ్మెల్యే అనుచరులు మా మీద చేసిన ఫిర్యాదుకు కేవలం ఐదు నిమిషాల వ్యవధిలో వారికి ఎఫ్ఐఆర్ కాపీలు చేత పెట్టారని విమర్శించారు. స్థానిక డీఎస్పీ, సీఐలు అధికారపార్టీకి వంత పాడుతున్నారని, వారికి జిల్లా ఎస్పీ నాయకత్వం వహిస్తున్నాడని ఆర్ఎస్పీ ఆరోపించారు. నెల క్రితమే తాము ఎస్పీ తీరుపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా ఎస్పీ, డీఎస్పీ, సీఐలపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగవ్యవస్థపై నమ్మకముండడంతోనే తాము వేచి చూస్తున్నామని, తమపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సిర్పూరు నియోజకవర్గం నేటికీ ఆంధ్రా దోపిడీ పాలనలోనే బంధీ అయ్యిందని, డిసెంబర్ మూడో తేదీ తర్వాత కోనేరు కోనప్ప దోపిడీ పాలనపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి అతని అక్రమాలను కూకటివేళ్లతో పెకిలిస్తామని స్పష్టం చేశారు.



'ర్యాపిడ్ సిర్పూరు ప్రొటెక్షన్' ఏర్పాటు

సిర్పూరు నియోజకవర్గంలో కోనేరు కోనప్ప బాధితులు ఎవరున్నా నిర్భయంగా చెప్పేందుకు ర్యాపిడ్ సిర్పూరు ప్రొటెక్షన్ ఏర్పాటు చేసినట్లు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. 9888677776కు ఫోన్ చేసి కోనప్ప ఆగడాలు చెపితే వాటిని అరికట్టి బాధితుల పక్షాన నిలబడుతానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నాయకులు అర్షద్‌హుస్సేన్, సిడం గణపతి, పిల్లల తిరుపతి, షబ్బీర్‌హుస్సేన్, శరత్ ముదిరాస్, టక్కరి పోచం పాల్గొన్నారు.

ప్రజల భద్రతకే పోలీసుల కవాతు

నవతెలంగాణ-నస్పూర్

ఎన్నికల నేపథ్యంలో ప్రజల భద్రతకే పోలీసుల కవాతు నిర్వహిస్తున్నట్టు జైపూర్ ఏసీపీ మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజలకు పూర్తి విశ్వాసం నింపాలని ఉద్యేశంతో ర్యాలీ తీశామని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ రమేష్‌బాబు, ఎస్సైలు రాజేష్, ఉపేందర్, రాజవర్ధన్, పోలీసు బలగాలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఎంపీటీసీ

నవతెలంగాణ-కాసిపేట

సోమగూడెం భరత్ కాలనీ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ చుంచు మల్లమ్మ లింగయ్యలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్, బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య చేసిన అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్టు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య ఎంపీటీసీ మల్లమ్మకు, లింగయ్యకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్, పాల్గొన్నారు.

గెలుపెవరిదీ

(మొదటి పేజీ తరువాయి)

కొంత మంది వ్యక్తులను నియమించి సర్వేలు చేయిస్తున్నారు. జనం నాడి ఎలా ఉంది.. వారు ఎటువైపు మొగ్గుచూపుతున్నారు.. ఎలాంటి సమస్యలు ప్రస్తావిస్తున్నారు..? ఏం కావాలని కోరుకుంటున్నారు.. తదితర అన్ని విషయాలను రాబడుతున్నట్లు తెలుస్తోంది. వీటితో పాటు కొన్ని సర్వే సంస్థలు సైతం రాష్ట్రంలో..జిల్లాలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయో అంచనా వేసి చెబుతుండటంతో అభ్యర్థుల్లో, పార్టీ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సర్వేలు కొంత మందికి అనుకూలంగా ఉండగా..మరికొంత మందికి ప్రతికూలంగా వస్తుండటంతో ఆందోళనకు గురవుతున్నట్లు తెలుస్తోంది.

గెలిచేదెవరూ...? ఓడేదెవరూ..?

ఉమ్మడి జిల్లాలో ప్రధాన పార్టీలతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు సైతం ఎన్నికల్లో గెలిచేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. గతంలో కంటే తాజాగా జరుగుతున్న ఎన్నికలు టఫ్ ఫైట్‌ను తలపిస్తున్నాయి. ఈ క్రమంలో జనంలోనూ అభ్యర్థుల గెలుపోటములపై ప్రధాన చర్చ జరుగుతోంది. పల్లెలు, పట్టణాల్లో ఏ నలుగురు కలిసినా ఎన్నికలపై చర్చ సాగిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తున్నారు..ఎవరు ఓటమి చెందనున్నారు..ఇందుకు గల కారణాలపైనా విశ్లేషణ సాగిస్తున్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల బలాలు..బలహీనతలు, ఆయా కులాల ఓట్ల ప్రభావం తదితర వాటిని అంచనా వేయడం కనిపిస్తోంది. ఈ క్రమంలో ప్రజల మౌత్ టాక్ కొందరు అభ్యర్థులకు అనుకూలంగా.. మరికొందరికి వ్యతిరేకంగా మారుతోందని తెలుస్తోంది. ఈ మౌత్‌టాక్ జనాలను ప్రభావితం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ ఎన్ని సీట్లు గెలుస్తుంది..ఎక్కడెక్కడ ఏ పార్టీ అభ్యర్థులు గెలుస్తారో కూడా ముందుగానే అంచనా వేస్తున్నారు. ఈ నెలాఖరులో ఉత్పన్నమయ్యే పరిస్థితుల ఆధారంగానూ అభ్యర్థుల విజయావకాశాలను బేరీజు వేయడం కనిపిస్తోంది.

ఫోన్ల ద్వారానూ ప్రచారం..!

ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు సోషల్ మీడియాను అధికంగా వినియోగించుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆయా అభ్యర్థులకు సంబంధించి ఓటు వేయాలని ఫోన్ల ద్వారా అభ్యర్థిస్తున్నారు. వాయిస్ మెసేజ్‌ల రూపంలోనూ ఆయా పార్టీల నుంచి ఓటువేయాలని అభ్యర్థనలు వస్తున్నాయి. ఇప్పటికే వాహనాల్లో పాటల ద్వారా ప్రచారం జరుగుతుండగా.. స్క్రీన్‌ల రూపంలోనూ ప్రచారం చేపట్టడం కనిపిస్తోంది.

ఫిర్యాదులు. సూచనలకై పరిశీలకులను సంప్రదించాలి

నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలో ఎన్నికల అంశాలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అశిష్ సంగ్వాన్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని నిర్మల్, ముధోల్. నియోజక వర్గానికి సాదారణ పరిశీలకులు రవి రంజన్ కుమార్, విక్రమ్ సెల్ నెంబర్ 9381423320 ఫారెస్ట్ గెస్ట్ హౌస్, ఖానాపూర్ నియోజక వర్గానికి సాదారణ పరిశీలకులు కే.గోపాల కృష్ణ పీఎంఆర్సీ గెస్ట్ హౌస్, కేబీ కాంప్లెక్స్, ఉట్నూర్, సెల్ నెంబర్ 7386784365 లకు ఫిర్యాదులు చేయదలచిన వారు అబ్జర్వర్స్ సెల్ కు ఫోన్ చేయవచ్చని సూచించారు.

అలాగే ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల మధ్యన నేరుగా సంప్రదించ వచ్చని తెలిపారు.

కుటుంబ సంక్షేమ నిధి పథకంలో ఉపాధ్యాయుల చేరిక



నవతెలంగాణ-నిర్మల్

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్, సోన్, దిలావర్‌పూర్, నర్సాపూర్ మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సంక్షేమ నిధి పథకంలో వివిధ ఉపాధ్యాయులను చేర్పించారు. అధ్యక్ష కార్యదర్శులు దాసరి శంకర్, పెంట అశోక్ మాట్లాడారు. టీఎస్‌యూటీఎఫ్ సంక్షేమ నిధిలో చేరిన ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్‌గా రూ.6లక్షలు కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. ఇతర ఉపాధ్యాయ సంఘాల నుంచి తమ సంఘంలో సభ్యులు భారీగా చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కుర్మే నాగయ్య, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలు గొప్పవి

నవతెలంగాణ-కడెం

ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఎంతైనా ఉందని ఖానాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని గంగాపూర్ గ్రామంలో గుస్సాడీ దండారి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎత్మాసూర్ దేవతలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి, వెడ్మ బొజ్జు పటేల్ డప్పు చప్పుళ్ల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామస్తులతో కలిసి కోలాటం ఆడి పాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గంగాపూర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాలేదని ఆరోపించారు. నియోజవర్గంలో ఎక్కడకెళ్లినా గ్రామాల్లో అనేక సమస్యలు దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే గ్రామాల సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. పేదల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం ఆయన



సమక్షంలో సుమారు 70 మంది యువకులు, పెద్దలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోనికి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కడెం మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు యూసఫ్ ఖాన్, ఖానాపూర్ కోఆప్షన్ సభ్యులు మజీద్ బాయ్, ఆనంద్‌రావు సర్పంచ్, పాడిగుల భూషన్, టి.రమేష్ పాల్గొన్నారు.

సమగ్ర అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యం



నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రంలోని భామ్ని, నగర్ గ్రామాల్లో కార్యకర్తలు గ్రామ ప్రజలతో కలిసి భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. సోమవారం జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ఎంపీపీ లలిత భోజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ నియోజకవర్గ అభ్యర్థి గడ్డిగారి విఠల్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ సర్కారు తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగారు. అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ.3వేల చొప్పున భృతి, పేద మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలను నిర్మించనున్నట్లు సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనలు, అన్ని వర్గాల సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రజల్లో, కార్యకర్తల్లో పార్టీపై మరింత ఆదరణ పెరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్ రావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్, స్థానిక సర్పంచ్ సునీత, స్థానిక ఎంపీటీసీ రాణి అనిల్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు భుజంగ్‌రావు పటేల్, ఎంపీసీ వైస్ చైర్మెన్ జేకే పటేల్, సర్పంచులు, వెంకట్ రావు, శేఖర్‌రెడ్డి, సాయన్న, భీమ్‌రావ్ పటేల్, నర్సయ్య, ధార్వాడి కపిల్ సౌజన్య, నర్సింగ్‌రావు, ముత్తాగౌడ్, ఉత్తం, ఎల్లన్న, ముత్తన్నలు ఎంపీటీసీ సాయరెడ్డి, మాజీ ఎంపీపీ సాగర్, సాయన్న, మాజీ సర్పంచులు సుదర్శన్ రెడ్డి, దడిగె రవి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ గంగాధర్, పీఏసీఎస్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, ఉప సర్పంచ్ వినోద్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భోజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి, సాయరెడ్డి, అనీల్, రాజు, సూర్య గ్రామస్తులు పాల్గొన్నారు.

కారు ఢీ కొని ఒకరికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

కారు ఢీ కొని ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన సోమవారం మండలంలోని కనకపూర్ ఎక్స్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. కారు ఢీ కొని కనకపూర్ గ్రామానికి చెందిన కరిపే రావొజీ(45) తీవ్రగాయాలు అయ్యాయి. కనకపూర్ గ్రామానికి చెందిన కరిపే రావొజీ అదే గ్రామంలోని ఎక్స్ రోడ్డు వద్ద గల హోటల్‌లో టీ తాగి తన ద్విచక్ర వాహనం మీద ఇంటికి వెళుతున్న సమయంలో కరీంనగర్ జిల్లాకు చెందిన ఓరుసు వెంకటేశ్వర్లు ఖానాపూర్ వెళ్లే మార్గంలో అతి వేగంగా తన స్విఫ్ట్ కారు నడుపుతూ వచ్చి ఢీ కొట్టాడు. తీవ్ర గాయాలతో పడి ఉన్న బాధితున్ని నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కొరకు జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితుని భార్య కోరిపే సాయవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

ప్రగతికి తొలిమెట్టు వాల్ పోస్టర్ల విడుదల

నవతెలంగాణ-నిర్మల్

జన విజ్ఞాన వేదిక నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో శాస్త్రీయ దృక్పథం ప్రచార, ప్రగతికి తొలిమెట్టు ప్రశ్న వాల్ పోస్టర్లను ఆదివారం టీఎన్జీఓ భవనంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గజపల్లి నర్సయ్య మాట్లాడుతూ ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. విజ్ఞాన శాస్త్రంలో డిగ్రీలు, డాక్టరేట్లు పొందిన వారు కూడా శాస్త్రీయ దృక్పథం లేకా, మూఢనమ్మకాలను నమ్మి ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, అనుమానాలతో దాడులు చేసి అమాయకులను చంపడం, తమ పిల్లలను బలి ఇవ్వడం లాంటి ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ అశాంతికి కారణమయిన మూఢ నమ్మకాలు పోవాలంటే, కార్యకారణాలపై అవగాహన కలిగించుకోవాలన్నారు. తమ అనారోగ్య, ఆర్థిక సమస్యలకు అసలైన కారణాలు తెలుసుకొని నివారణ చర్యలు చేపట్టాలనీ సూచించారు. ప్రశ్నే ప్రగతికి తొలిమెట్టు, ప్రశ్నించటం ద్వారా విజ్ఞానాన్ని అభివృద్ధి పరుచుకోవచ్చని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గాజర్ల నారాయణ వర్మ, ప్రధాన కార్యదర్శి అంకం గంగాధర్, చెకుముకి కన్వీనర్ అనంత విశ్వేశ్వర్, కార్యదర్శులు రావుల గంగన్న, బక్కన్న, అంబటి నారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ మోసం చేసింది.. బీఆర్ఎస్‌ను ఆదరించాలి




నవతెలంగాణ-ముధోల్

బీజేపీ తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు పడకంటి రమాదేవి ఆరోపించారు. సోమవారం మండలంలోని ఎడ్‌బిడ్, ఎడ్‌బిడ్ తండ, చింతకుంట తండ, చింతకుంట, కారేగాం గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బీజేపీ మోసం చేయడంతో వెంటనే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించటంతో చేరటం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డిని గెలుపించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర నాయకులు బీజేపీ ఎమ్మెల్యే టిక్కెట్ అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని అన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు రాంరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్య రవింధర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాలిద్, నాయకులు పోతన్న యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, బోయిడి అనిల్, మురళీ, సర్పంచులు దూమానాయక్, రాజేందర్‌రెడ్డి, నర్సరెడ్డి, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-లక్ష్మణచాంద

బీఆర్ఎస్‌లో చేరికలు కొనసాగుతన్నాయి. సోమవారం బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పలువురు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఇప్పటికే పలు పార్టీలలో ఉన్న నాయకులంతా ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం మండల బీజేవైఎం అధ్యక్షుడు పుట్టి రవితో పాటు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలోని పార్‌పెల్లి గ్రామానికి చెందిన 50 మంది వడ్డెర కులస్థులు, మంత్రి అల్లోల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ మంత్రి



ఇంద్రకరణ్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మెన్ రఘునందన్ రెడ్డి, కన్వీనర్ కోరిపెల్లి కృష్ణ రెడ్డి, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, నరేష్ రెడ్డి, మేకల రాజేందర్ యాదవ్, వెంకట్‌రాజు, రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఘనంగా దీపావళి పండుగ వేడుకలు



ఆదిలాబాద్‌లో దీపావళి వేడుకలను జరుపుకుంటున్న చిన్నారులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దీపావళి పండగను భక్తి శ్రద్ధలతో ఆదివారం జరుపుకున్నారు. పండగను పురస్కరించుకుని పట్టణంలో కోలాహల వాతావరణం నెలకొంది. దీపావళి వేడుకల్లో ఎటు చూసినా రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులతో పాటు ప్రమిదలు వెలుగులతో చీకటి తొలగి వెలుగులను విరజిమ్మించింది. ఉదయం ఇంటి ముందు రంగురంగులతో ముగ్గులు వేస్తూ అలంకరణ చేశారు. దుకాణాలు, ఇండ్లలో లక్ష్మీ దేవికి పూజలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాలుస్తూ సందడి చేస్తూ ఆనందంగా గడిపారు.

మార్కెట్ లో దీపావళి సందడి

దీపావళి పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. ఆదివారం పట్టణంలోని మార్కెట్ జనంతో కిటకిటలాడాయి. పిల్లలు, పెద్దలు బాణసంచాలను కొనేందుకు రావడంతో దుకాణాలు జనంతో నిండిపోయాయి. మరో పక్క ఆయా షాపులల్లో ఇంట్లో నిర్వహించే మహాలక్ష్మిపూజకు సంబంధించిన పూజసామాగ్రి, ప్రమిదలు, పువ్వులు, మిఠాయిలు కొనేందుకు మార్కెట్ రావడంతో సందడి నెలకొంది. ఆయా ప్రధానకూడళ్లలో బంతిపూలు, దీపాల విక్రయాలు జోరుగా సాగాయి.

నార్నూర్ : దీపావళి పండుగను ఆదివారం గిరిజన గ్రామాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు, మహిళలు తమతమ దుకాణాలు, ఇండ్లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం కుటుంబ సమేతంగా లక్ష్మీ దేవికి పూజలు చేశారు. రకరకాల పిండి వంటలతో చేసిన నైవేద్యాలను సమర్పించారు.

గోమాతకు పూజలు..



నార్నూర్‌లో గోమాతకు పూజలు చేస్తున్న ఆదివాసులు



తాంసిలో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న యువతి

దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని మాన్యాపూర్‌లో ఆదివాసులు సంప్రదాయబద్ధంగా గోమాతకు పూజలు చేశారు. గోవులను పులమాలలతో అలంకరించి పిండి వంటలతో నైవేద్యాలను సమర్పించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మెన్ తోడసం నాగోరావ్, మేస్రం రూపదేవ్ పటేల్, నానాజీ, మేస్రం మోతిరాం, సీతారాం, జగనాథ్ రావ్, రమేష్, సతీష్, దీపక్ ఉన్నారు.

తాంసి : లక్ష్మీ పూజలు, దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆది, సోమవారాల్లో గ్రామగ్రామాన ఇంటి ముందు మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. దుకాణాలు, బ్యాంక్, వ్యాపాయ సముదాయల్లో లక్ష్మీ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం దీపావళి పండుగ సందర్భంగా ఉదయం గోమాతలకు నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. అనంతరం చిన్న పెద్దా తేడాలేకుండా టపాసులు పేల్చారు.

వర్గీకరణ బిల్లుపై కాలయాపన వద్దు

- టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఎస్సీ వర్గీకరణపై పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టకుండా కమిటీ పేరుతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ కాలయాపన చేస్తున్నారని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ అన్నారు. సోమవారం అంబేద్కర్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన మాదిగల విశ్వరూప సన్నాహక మహాసభలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ త్వరలో ఎస్సీ వర్గీకరణపై కమిటీ వేస్తామని, ఆ అంశం సుప్రీం కోర్టు పరిధిలో ఉందని వ్యాఖ్యానించడాన్ని తప్పుపట్టారు. 2014, 2018 ఎన్నికల సమయంలో కూడా బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి తాత్సారం చేసిందని గుర్తుచేశారు. హామీ ఇచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఎస్సీ వర్గీకరణ బిల్లుపై ఎలాంటి చర్యలు లేవన్నారు. పార్లమెంటులో పూర్తి మెజార్టీ ఉన్న నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాదిగలను మరోసారి మోసం చేయడానికి వర్గీకరణపై కమిటీ వేస్తామని బూటకపు మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. పీఎం సూచించిన ఆ కమిటీ ఎన్ని రోజుల్లో రిపోర్టు సమర్పించనుందన్న విధివిధానాలు తెలియజేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. డిసెంబర్ 4 నుంచి జరిగే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టే అవకాశం ఉన్నప్పటికీ కమిటీ పేరుతో కాలయాపన చేసే కుట్రలకు తెర లేపారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా దశాబ్దాల నాటి తమ వర్గీకరణ డిమాండ్‌ను పరిగణలోకి తీసుకొని వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి నక్క రాందాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జువాక నర్సింలు, జిల్లా కార్యదర్శి తార రవికుమార్, జిల్లా కార్యదర్శి కత్తి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు ముక్కెర అశోక్, బట్టు మహేందర్, లింగంపెల్లి రమేష్, భూమన్న పాల్గొన్నారు.

దండారి ఉత్సవాల్లో పాల్గొన్న జెడ్పీటీసీ



నవతెలంగాణ-తలమడుగు

దండారి ఉత్సవాల్లో మండల జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి పాల్గొన్నారు. గుస్సాడిలతో కలిసి నృత్యాలు చేస్తు ఆలరించారు. మండలంలోని లచ్చంపుర్, పల్లి-బి, నందిగామ, సకినపూర్, నడింపల్లి గ్రామాల్లో జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి దండారి ఉత్సవాలలో పాల్గొని ఆదివాసీలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసుల సాంప్రదాయం ఎంతో గొప్పదని, వాటిని భావి తరాలకు అందించేల ఉత్సవాలు జరుపుకోవాలని జెడ్పీటీసీ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాబన్న, కాంగ్రెస్ నాయకులు వెంకన్న యాదవ్, సోమన్న, మాజీ సర్పంచులు విఠల్, పునాజి, లింగారెడ్డి, ప్రతాప్, సంజీవ్, గంగన్న, బాపురావు, చిన్ను, సంతోష్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మైకులతో హోరెత్తిస్తున్న ప్రచారాలు

నవతెలంగాణ-నార్నూర్

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వారం రోజుల నుంచి గ్రామాల్లో ఉదయం నుంచే ఆయా పార్టీల తరపున ప్రచార వాహనాలపై మైకులతో జోరుగా ప్రచారాలు కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివాసీ గిరిజన గ్రామాల్లో పర్యటిస్తు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను వివరిస్తూ వారికి అనుకూలంగా ఉన్న అభ్యర్థికి కేటాయించిన గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు. ఎవరికి ఓటు వేయాలో ప్రజలు ఆలోచనలో ఉన్నారు.అయితే ఉదయం నుంచి రాత్రి వరకు ప్రచార వాహనాల శబ్దాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఎవరిధీమా వారిదే..

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ప్రధాన పార్టీలు తమ ప్రచారాన్ని పెంచాయి. తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గిరి గ్రామాల్లో దీపావళి ఉత్సవాలు కొనసాగుతుండడంతో వివిధ పార్టీల నాయకులు వారిని ఆకట్టుకునేల తమ ప్రచారాన్ని ముందుకు సాగిస్తున్నారు. ఆదివారం ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్ మండలంలోని మారుమూల గ్రామాలు దోడంద, వాల్గొండ, పాటగూడ, జైత్రతాండ, ధోబిగూడ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గుస్సాడి దండారిలను తిలకించి వారితో కలిసి గుస్సాడీ టోపీను ధరించి కోలాటం ఆడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌తోనే సాధ్యమని వివరించారు. శాసనసభ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని



కోరారు. గెలుపొందితే మారుమూల గ్రామాల్లో రోడ్డు మరిన్నీ సౌకర్యాలు కల్పించేల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు సైతం వాల్గొండ గ్రామంలో గుస్సాడి ఉత్సవాల్లో పాల్గొన్నారు. గ్రామస్తులు ఆయనకు డప్పు, వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయం ప్రకారం అతిథి మర్యాదలు చేశారు.

ఎస్సీ వర్గీకరణ చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-ఉట్నూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేస్తే సహించేది లేదని ఎస్సీ అనుబంధ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటి ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భూమన్న, ప్రజ్ఞాశీల్, వెంకటేశ్ మాట్లాడుతూ ఈనెల 11న హైదరాబాద్‌లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు. దేశ ప్రధాని ఒక సామాజిక వర్గానికి అనుకూలంగా మాట్లాడి సామాజిక వైశాల్యాలు రెచ్చగొట్టి దళితుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రధాని చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్గీకరణకు ఏ పార్టీ మద్దతు ఇచ్చిన ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు.

తలమడుగు : మండల కేంద్రంలో మాల మహార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగ విశ్వరూప సభలో ప్రధానమంత్రి



నరేంద్ర మోడీ చేసిన ఎస్సీ వర్గీకరణ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టి ఐక్యంగా ఉన్న కులాలను విభజించు పాలించు అన్న విధంగా ఓట్ల కోసం రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సుప్రీం కోర్ట్ ఎస్సీలందరూ కలిసి ఉండాలని తీర్పు ఇస్తూ జీవోలను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాలమహార్ సంక్షేమ సంఘం నాయకులు నేతుల గంగన్న, కాడే శ్రీనివాస్, రవి, ఆడెల్లు, భూమన్న, రాజన్న, రాజేశ్వర్, నవీన్, చిన్నబాపు, విష్ణువర్ధన్, రావుల రవి, భూత దేవిదాస్, బోండ్ల మల్లేష్, రావుల లింగన్న, కాడే సంటన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-కడెం

బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సోమవారం మండలంలోని దిల్దానగర్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ రూ.400కే గ్యాస్ సిలిండర్, కుటుంబానికి కేసీఆర్ బీమా రూ.5 లక్షలు, ఆసరా పెన్షన్ల దశలవారీగా రూ.5016 పెంపు, పేద మహిళలకు నెలకు రూ.3వేలు, రైతుబంధు ఎకరానికి దశలవారీగా రూ.16వేలు వరకు పెంపు, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా రూ.15 లక్షలు, రేషన్ పై సన్న బియ్యం, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలు పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు. బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని నాయకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఆత్మ కమిటీ చైర్మెన్ కానూరి సతీష్, నిర్మల్ జిల్లా జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ రఫిక్ అహ్మద్, దిల్దానగర్ గ్రామసర్పంచ్ విజయ స్టీఫెన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రత్నాల పోశం, మండల ఉపాధ్యక్షులు పల్లె మల్లారెడ్డి, దిల్దానగర్ గ్రామ ఉపసర్పంచ్ దాసరి సుగుణాకర్, సారంగాపూర్ ఉపసర్పంచ్ కోల నరేష్, దిల్దానగర్ గ్రామ అధ్యక్షులు పొన్నం ఆనందగౌడ్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎండి హసీబ్, సీనియర్ నాయకులు దేవేందర్ పటేల్, ఎంఎస్ రావు, సుజిత్ రావ్, రజాక్, జగదీష, కొమురెల్లి, రాజాగౌడ్, గౌరయ్య, అరవింద్, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక జీఓతో మాలీలకు ఎస్టీ హోదా కల్పించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ప్రభుత్వం మాలీలకు ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక జీఓతో ఎస్టీ హోదా కల్పించాలని అఖిల భారత మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్టుకులే డిమాండ్ చేశారు. సోమవారం టీచర్స్ కాలనీలోని పూలే విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 22 సంవత్సరాలుగా ఎస్టీ హోదా కోసం పోరాటాలు చేస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం వల్ల మాలీల ఎస్టీ హోదా బిల్లు ఆమోదానికి నోచుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2017 ఏప్రిల్‌లో మొదటిసారి, 2023 ఫిబ్రవరిలో రెండవసారి కేంద్రానికి మాలీల బిల్లు ఆమోదం కోసం పంపిన కేంద్రం ఆమోదించలేదన్నారు. రిజర్వేషన్లు లేక ఆయా రంగాల్లో వెనుక బడిపోయారని, ఆంధ్రలో ఎస్టీలుగా ఉండి తెలంగాణలో బీసీలుగా పరిగణించబతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 16న జిల్లాకు సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో మాలీల విషయంలో స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎన్నికల అనంతరం వెంటనే మాలీల ఎస్టీ హోదా బిల్లును ఆమోదింపచేస్తామనే స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, జిల్లా అధ్యక్షులు వాడగురే విజయ్, పటేల సంఘం అధ్యక్షులు గంగారాం శేండే, ఉద్యోగ సంఘాల అధ్యక్షులు చంద్రశేఖర్ అంబేకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్ గుర్నూలే, ఆశన్న చౌదరి పాల్గొన్నారు.

మోడీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

హైదరాబాద్‌లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభలో వర్గీకరణకు మద్దతు తెలియజేస్తూ కమిటీ వేస్తానన్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని మాదిగేతర దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. ఆదివారం అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దళిత సంఘాల నాయకులు మాట్లాడారు. మాదిగల విశ్వరూప మహాసభలో ప్రధాని నరేంద్ర మోడీ దళితుల మధ్య చిచ్చుపెట్టే విధంగా మాట్లాడారని ఆరోపించారు. ప్రధాని వ్యాఖ్యలను పూర్తిగ్గా ఖండిస్తున్నామని రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులను కాలరాస్తే సహించబోమని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ సాధ్యాసాధ్యలపై, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించామన్నారు. ఈ సమావేశంలో మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అల్లూరి భూమన్న, నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గం శేఖర్, నాయకులు ప్రజ్ఞకుమార్ రత్నజడే, సత్యవాన్ చిట్కే, శోభాతాయి తుల్జాపురే, జాడి రాజారెడ్డి, రమేష్, క్రాంతి కిరణ్, సత్యనారాయణ, శ్రీనివాస్,రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్, కమ్యూనిస్టుల బంధం దశాబ్దాల నాటిది

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

కాంగ్రెస్, కమ్యూనిస్టుల బంధం చాలా దశాబ్దాల నాటిదని ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భుక్తాపూర్‌లోని సీపీఐ కార్యాయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. తొలిసారి విచ్చేసిన కంది శ్రీనివాసరెడ్డికి సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు సాదరంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ కుట్రలను ఎలా ఎదుర్కొవాలన్న అంశంపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. కాంగ్రెస్, సీపీఐల భాగస్వామ్యంలో ఘన విజయం సాధించబోతున్నామన్నారు. ఎన్నిల కరపత్రాన్ని సీపీఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అంతకుముందు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్, జిల్లా కార్యదర్శి కుంటాల రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డిలతో పాటు అనుబంధ సంఘాల ప్రతినిధులను కంది శ్రీనివాసరెడ్డి శాలువాలతో సత్కరించారు.

ఘనంగా దండారి ఉత్సవాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆదిలాబాద్ రూరల్ మండలం ఖండాల గ్రామ పంచాయతీలోని మొలల్‌గుట్ట గ్రామంలో సోమవారం దండారి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామ పటేల్ టేకం బాపురావ్ కుల దైవానికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.మహిళలు మంగళ హారతు ఇచ్చి గోవులకు నైవేద్యం సమర్పించారు. అనంతరం యువకులు, చిన్నారులు గుస్సడి కలిసి సంప్రదాయ గుస్సడి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శాంరావ్, లక్ష్మణ్, భీంరావ్ ఉన్నారు.

ఆటోకు ఢీకొని యువకుని మృతి



నవతెలంగాణ-బజార్హత్నూర్

ద్విచక్ర వాహనంతో ఆటోకు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం సోనాల గ్రామానికి చెందిన కంపెల్లి విద్యాసాగర్ (32) ద్విచక్ర వాహనంపై ఇచ్చోడ వైపు నుండి సొనాలకు వెళ్తున్నాడు. మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద అజాగ్రత్త, అతి వేగంగా వాహనం అదుపు తప్పి కుడి వైపు ఉన్న ఆటోకు ఢీకొన్నాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో 108 ద్వారా ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

నవతెలంగాణ-బేల

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వామేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో సదల్‌పూర్, సొన్‌ఖాస్, ఖడికి, గణేష్‌పూర్, చెప్రాల, పిట్‌గావ్ గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్తులు, మహిళలు మంగళ హరతులు, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అన్యాయాలను ప్రజలకు వివరించారు. జోగురామన్న, పాయల్ శంకర్ ఇద్దరు ఒక్కటేనని కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతరం గ్రామంలో ప్రధాన విధుల గుండా రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేల మండల అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్, మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే, బాపూరావ్, వామన్ వాంఖడే, సంజయ్ గుండావార్, రూప్‌రావ్, సామ రూపేష్ రెడ్డి, ఘన్‌శ్యామ్, చంద్రకాంత్, శంకర్, అవినాష్, నగేష్ రెడ్డి, ప్రతీప్ రెడ్డి, భూమారెడ్డి పాల్గొన్నారు.

నా భర్తకు ఓటేసి గెలిపించండి : కంది సతీమణి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి కంది సాయిమౌనా రెడ్డి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 32, 33, 34 ,35వ వార్డు పరిధిలోని బొక్కలగూడ, అబ్దుల్లా చౌక్, సొనార్ గల్లీ, శాంతినగర్, గౌరమ్మ బట్టి, ధన్‌గర్‌గల్లీలో ఆదివారం ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో తన భర్తను గెలిపించాలని అభ్యర్తించారు. ఆరు గ్యారంటీ హామీలకు సంబంధించి కరపత్రాలను పంచుతూ అవగాహన కల్పించారు. కాంగ్రెస్ గెలుపును ఆపలేరని, కంది శ్రీనివాస్‌రెడ్డికు ఓటర్లు పట్టం కడతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే ఆదిలాబాద్ ప్రగతిదిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మన్సూర్, లింగన్న, వామన్, రాములు, శ్రీనివాస్ గౌడ్, మున్నా, మోయిన్, సుజాత్ అలీ, షకీల్, డేరా కృష్ణారెడ్డి, తిరుమల్ రెడ్డి, కొండూరి రవి, మీరా, ప్రమీల, వెంకటమ్మ ఉన్నారు.

మండల కేంద్రంలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-తలమడుగు

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంతో పాటు డోర్లీ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తు ఓట్లను అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని నాయాకులు అన్నారు. కారు గుర్తుకు ఓటేసి అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నేతుల గంగన్న, పిడుగు అభిరామిరెడ్డి, మేకల రవికాంత్, ఆసం రవి, సునీత రెడ్డి, ఏలుగు ఆనంద్, రావుల నర్సింగ్, భూత దేవన్న, ఏలుగు అభిలాష్, రవి, శ్రీకాంత్ దేవర, పాటిల్ దీపక్, సత్యపాల్, నిఖిల్, ప్రేమ్ పాల్గొన్నారు.

పోటీ అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన

నవతెలంగాణ-ఉట్నూర్

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అందించిన నామినేషన్లను సోమవారం ఆర్ఓ జీవాకర్ రెడ్డి పరిశీలించారు. ఖానాపూర్ నియోజకవర్గంలో 17మంది అభ్యర్థులు నామినేషన్లను అందించారు. బీఆర్ఎస్ నుండి జాన్సన్ నాయక్, బీజేపీ నుండి రాథోడ్ రమేష్, కాంగ్రెస్ నుండి బోజ్జు, బీఎస్పీ నుండి రాథోడ్ బాన్సీలాల్, గోండ్వాన గణతంత్ర పార్టీ నుండి బొంత అశారెడ్డి, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి విజయ, ధర్మ సమాజ్ పార్టీ నుండి జాధవ్ ప్రబాస్, సీపీఐఎంఎల్ (రెడ్ స్టార్) నుండి ప్రియాంక, స్వతంత్ర అభ్యర్థులుగా ఆత్రం రవీందర్, సేవాదాస్, జాధవ్ రవి కిరణ్, నేతావత్ రాజేందర్, మోహన్‌ల నామినేషన్ పత్రాలను ఆమోదించామని, రితీశ్ రాథోడ్, కల్యాణి రాథోడ్, గంగాధర్, ఆత్రం భీంరావ్ నామినేషన్ పత్రాలలో సరైన పత్రాలు జత చేయకపోవడం, ఇతర సమాచారం లేకపోవడంతో 4 నామినేషన్లు తిరస్కరించినట్లు ఆఓ పేర్కొన్నారు.

నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
మంగళవారం నవంబర్ 14, 2023

గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-వాంకిడి

ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కోవ లక్ష్మి గెలుపు కోసం జెడ్పీటీసీ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం, పర్సువాడ, రాంనగర్, బెస్తవాడ, మన్నెవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండె తుకారాం, సింగిల్‌విండో చైర్మెన్ జాబిరె పెంటయ్య, మండల బీఆర్ఎస్ యువజన సంఘం నాయకులు రాకేశ్‌కుమార్, సీనియర్ నాయకులు సత్యనారాయణచారి, మైనార్టీ నాయకులు షేక్ హైమద్‌తో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన పోలీస్ అబ్జర్వర్

నవతెలంగాణ-చింతలమానేపల్లి

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం పోలీస్ అబ్జర్వర్ మండలంలోని గూడెం అంతర్ రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను డాక్టర్ డీకే చౌదరి ఐపీఎస్‌తో పాటు కాగజ్ నగర్ డీఎస్పీ కరుణాకర్‌తో తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల నిర్వహణ, ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, ఇప్పటివరకు పట్టుబడిన అక్రమ సరుకు, డబ్బు, మద్యం, ఎన్నికల సమయంలో కేంద్ర బలగాల వినియోగం, సమస్యాత్మక ప్రాంతాలు పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై సూచిస్తూ, విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలని తెలిపారు. వారితో పాటు కౌటాల సీఐ సాదిక్ పాషా, ఎస్సై వెంకటేష్ సిబ్బంది ఉన్నారు.

సంతలో ఎన్నికల సందడి

నవతెలంగాణ-కౌటాల

మండలకేంద్రంలో ప్రతి సోమవారం వారసంత జరుగుతుంటుంది. సంతలో అన్ని పార్టీల కార్యకర్తలు, నాయకులు కలిసి ప్రచారం చేయడంతో సంతలో సందడి నెలకొంది. మూడు పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు మైకులతో హోరెత్తించారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండా సీఐ సాదిక్‌పాషా, ఎస్సై మధూకర్ ఆధ్వర్యంలో మూడు పార్టీలు గొడవలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ప్రక్కప్రక్కనే పాటలతో నృత్యాలు చేస్తూ కవ్వింపులకు పాల్పడ్డారు. అన్ని పార్టీలు సమన్వయం పాటించేలా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. సంతలో మూడు గంటల పాటు ఇరు పార్టీల మైకుల మోతకు సంతకు వచ్చిన వారు సౌండ్ భరించలేకపోయారు. ఏ పార్టీకి సంబంధించిన పాటలపై ఆ పార్టీ వారు నృత్యాలు చేయడంతో ఎవరికి అర్థంకాని పరిస్థితి నెలకొంది. తమతమ బలాలను చూపించేందుకు అన్ని పార్టీల నాయకులు పెద్దఎత్తున కార్యకర్తలతో కలిసి ర్యాలీలు సైతం నిర్వహించారు.

కాళోజీ వర్ధంతి

నవతెలంగాణ-కౌటాల

ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బాలకిశన్‌రావు ఆధ్వర్యంలో కాళోజీ వర్ధంతి వేడుకలను అధ్యాపకులు ఘనంగా నిర్వహించుకున్నారు. కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-బెజ్జూరు

మండలకేంద్రానికి చెందిన కావుడె మధునయ్య ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని సోమవారం బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు పరామర్శించారు. రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. బీజేపీ నాయకుడు కొండ్ర మనోహర్‌గౌడ్ పరామర్శించి మృతుడి కుటుంబసభ్యులకు రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని బరోసా కల్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు

నవతెలంగాణ-కౌటాల

దీపావళి వేడుకలను మండలంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అమావాస్య కావడంతో నోములు ఉన్నవారు సాయంత్రం నోములు, లక్ష్మీపూజలు నిర్వహించారు. ఇల్లు, వాకిళ్లలో దీపాలతో అలంకరించి ప్రతి ఇంటా పటాకులు పేల్చి పండగ సరుపుకున్నారు. మండలకేంద్రంలోని స్వయంభు కేశ్వేశ్వర, కంకలమ్మ సదాశివ్‌పేట్ శివాలయంలో ఆలయ పూజారులు అంబేద శంకరయ్య, సంతోష్ సుల్వ కనకయ్య కళ్యాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో వెయ్యి దీపాలతో ఆలయ పరిసరాలను అలంకరించారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు పంచుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి

నవతెలంగాణ-కెరమెరి

బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతోందని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని వారసంతలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. కేసీఆర్ భరోసా కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. వృద్ధులను మహిళలను యువకులను వారసంతకు హాజరైన ప్రజలను కలుస్తూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కోవ లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే మారుమూల గ్రామాల అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. నూతన గ్రామపంచాయతీలు కొత్త జిల్లాల ఏర్పాటుతోనే పల్లెల రూప రేఖలు మారాయని తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఆసరా పింఛన్ల వంటి ఎన్నో సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందూరు మోతీరాం, జెడ్పీటీసీ సెడ్మకి ధ్రువతబాయి, వైస్ ఎంపీపీ సయ్యద్ అబుల్ కలాం, బీఆర్ఎస్ నాయకులు మర్సుకోల సరస్వతి, బుర్స పోచయ్య, ఇనుస్, ఎంపీటీసీ ఇష్తార్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ గోగర్ల రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెందూర్ ఆనందరావు, లెస్గురే బాలాజీ, మడావి రఘునాథ్, జగన్నాథ్‌రావు, భీంరావు పాల్గొన్నారు.



రెండు ద్విచక్రవాహనాలు ఢీ ఒకరి మృతి

- పండుగపూట విషాదం
- ఒకరికి తీవ్ర గాయాలు
- ముగ్గురికి స్వల్ప గాయాలు

నవతెలంగాణ - బెజ్జూరు

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని అర్కగూడ గ్రామ సమీపంలో ఆదివారం ఉదయం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీ కొన్నాయి. కర్జెల్లి గ్రామానికి చెందిన చౌదరి రవి, తన భార్య శ్రీలత, కూతురు మన్విత‌తో కలిసి వేములపెల్లిలోని తన అత్తగారి ఇంటికి వెళ్తున్న క్రమంలో బెజ్జూరు గ్రామానికి కావుడె మధునయ్య(45) (అలియాస్ బుజంగం) తన భార్య గంగుబాయితో కలిసి రుద్రాపూర్‌కు వెళ్తున్న క్రమంలో ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. రెండు వాహనాలు బలంగా ఢీ కొనడంతో బెజ్జూరుకు చెందిన కావుడె బుజంగం అక్కడికక్కడే మృతిచెందగా చౌదరి రవికి తీవ్ర గాయాలు కాగా రవి కూతురు మన్విత, బుజంగం భార్య గంగుబాయికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని వెంటనే మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో కాగజ్‌నగర్‌కు తరలించారు. సంఘటన స్థలంలో రెండు వాహనాలు నుజ్జునుజ్జు కాగా వీరు చెల్లాచెదురుగా పడిపోయారు. ఈ సంఘటన చూసిన గ్రామస్తులు, కుటుంబసభ్యుల హృదయాలు చలించిపోయాయి. పండుగ పూట మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు మృతుడి కుమారుడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై విక్రమ్ తెలిపారు.

ఆర్ఎస్‌పీపై దాడిని ఖండిస్తున్నాం

- కోనప్పను వెంటనే అరెస్టు చేయాలి



నవతెలంగాణ- బెజ్జూరు

సిర్పూర్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై బీఆర్ఎస్ నాయకులు ఆదివారం రాత్రి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బహుజన ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ రజీహైదర్, లీగల్ అడ్వైజర్ కిశోర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేస్తున్నా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై బీఆర్ఎస్ లీడర్లు దాడి చేశారని అన్నారు. వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండుకు పంపించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు మరోసారి జరిగితే సహించబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో, దేశంలో బహుజనులకు రాజ్యాధికారం అందడంలేదని, తక్కువ జనాభా ఉన్న అగ్రకులాలు రాష్ట్రాన్ని, దేశాన్ని ఏలుతున్నారని, బహుజనుల కోసం పోరాడుతున్న ప్రవీణ్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులకు ఓటమి బయం పట్టుకొని బీఎస్పీపై దాడులు చేస్తున్నారన్నారు. విలేకరుల సమావేశంలో బహుజన ఐక్యవేదిక రాష్ట్ర కోకన్వీనర్ సోయం చిన్నయ్య, మండల నాయకులు రమేష్, లింగయ్య, అశోక్, ఆత్రం సాయి, ఖాజా మొయినొద్దీన్, ఇస్తారి, ఖాజామియా, విజయలక్ష్మి, నిర్మల, అమృత పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మూకుమ్మడి రాజీనామాలు

నవతెలంగాణ-రెబ్బెన

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జిల్లా సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, గోలేటి మాజీ ఉప సర్పంచ్ రవినాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుణవంత్‌రావుతో పాటు పలువురు కార్యకర్తలు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి బీఆర్ఎస్‌లో పనిచేస్తున్నా ఆలి నాయకులను పట్టించుకోకపోవడంతో పాటు తమ సమస్యలపై పరిష్కారాలు చూపించకపోవడంతో అంతర్గత, పబ్లిక్ సమావేశాల్లో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇందులాల్, బలరాంనాయక్, తిరుపతి నాయక్, మోహన్ నాయక్, ఆజ్మీర తిరుపతి, ఆజ్మీర లోకేష్ నాయక్, దిలీప్, వడ్డెర సంఘం నాయకులు బోదాస్ వెంకటి పాల్గొన్నారు.



c m y k

నవతెలంగాణ
మంచిర్యాల
మంగళవారం నవంబర్ 14, 2023

విద్యార్థిపై బీజేపీ నాయకులు చేసిన దాడి సరికాదు

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని రెయిండ్లగూడ గ్రామానికీ చందిన ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘ నాయకుడు దాసరి గణేష్‌పై బీజేపీ నాయకులు దాడి చేయటం సరికాదని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోహెషా అన్నారు. సోమవారం దాడి చేసిన బీజేపీ నాయకులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆదివారం మందపల్లి గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో కాంగ్రెస్‌కు సంబంధించిన పోస్టులు పెట్టారని వారికి వారే రెచ్చగొట్టుకునే వ్యాఖ్యలు చేశారని, ఇందులో ఎలాంటి సంబంధం లేని దాసరి గణేష్‌పై దాడి చెయ్యడం సరికాదన్నరు. స్థానిక పోలీసులు వెంటనే స్పందించి దాడి చేసిన వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేయాలని ఎన్ఎస్‌యూఐ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

కుంగిన కాళేశ్వరం.. ప్రశ్నార్థకంగా రబీ సాగు..?

- ప్రాజెక్ట్‌లో నీటి నిలువ చేయొద్దంటున్న నిపుణులు
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలు ఖాళీ చేస్తున్న వైనం
- మంచిర్యాల జిల్లాలో రబీ సాగుపై ప్రభావం
- ఆందోళనలో 30 వేల ఎకరాల ఆయకట్టు రైతులు

కేసీఆర్ కలల ప్రాజెక్ట్ మెడిగడ్డ కాళేశ్వరం కుంగింది. పిల్లర్లు పగుళ్లు తేలాయి. అన్నారం బ్యారేజికి బుంగ పడింది. దీంతో ఆ ప్రాజెక్ట్‌ల్లోని నీటిని ఖాళీ చేయాలని నిపుణుల కమిటీ తెలియజేసింది. ప్రస్తుతం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోని నీటిని గేట్లు తెరిచి దిగువ గోదావరికి వదులుతున్నారు. ఈ లింక్‌లో బాగంగా నీటిని తోడి మల్లన్న సాగర్‌కు పంప్ చేసే క్రమంలో ఎల్లంపల్లిని ట్యాంక్ లాగా ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం ఎల్లంపల్లిలో 20 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఆ నీటిని తాగునీటి అవసరాలకు, ఎన్టీపీసీకి సరఫరా చేయాల్సి ఉంది. ఎల్లంపల్లి అనుసంధానంగా ఉన్న గూడెం లిఫ్ట్ ద్వారా మంచిర్యాల జిల్లాలో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. దిగువ ప్రాజెక్ట్‌లలో నీళ్లు ఖాళీ అవడంతో గూడెం లిఫ్ట్ ఆయకట్టు రబీ సాగు ప్రశ్నార్థకంగా మారింది. నారుమల్లు సిద్ధం చేయాల్సిన సమయంలో రైతులు ఆందోళన చెందుతున్నారు.

నవతెలంగాణ-హాజీపూర్

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కన్నెపల్లి గ్రామం వద్ద గోదావరి నదిపై నిర్మించారు. దీని ఆయకట్టు 45 లక్షల ఎకరాలు. ఇది పూర్వపు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రాణహిత-చేవెల్ల సుజల స్రవంతి ప్రాజెక్ట్. సుమారు 235 టీఎంసీల నీటిని ఎత్తిపోయడమే దీని లక్ష్యం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టు ఇది. 2016, మే 2 దీనికి శంకుస్థాపన చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒకటి కాదు, ఇది కొన్ని బ్యారేజీలు, పంపు హౌజులు, కాలువలు, సొరంగాల సమాహారం. కానీ, అన్నీ ఒకదానితో ఒకటి సంబంధం ఉన్నవే. గోదావరి నీటిని వీలైనంత ఎక్కువగా వినియోగించుకోవడానికి వీలుగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ-స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని కేసీఆర్ సర్కార్ చెప్పుకొస్తున్నది. ఇది ప్రాణహిత, గోదావరి నదుల సంగమం వద్ద ఉంది, ప్రధానంగా కాళేశ్వరం వద్ద గోదావరిలో కలిసే ప్రాణహిత, దమ్మూరు వద్ద కలిసే ఇంద్రావతి నదుల జలాల వినియోగం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని 195 టీఎంసీల నీటిని వెనుకబడిన ప్రాంతాలకు మళ్లించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపొందించారు. రూ.లక్ష 30 వేల కోట్లతో నిర్మించారు. హుటాహుటిన కేవలం మూడేళ్ల లోపే ప్రాజెక్ట్ నిర్మించి ప్రారబించారు. ఇప్పుడు ఐదేళ్లు కావస్తున్నా సందర్భంలో మేడి గడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగి పోయాయి. దాన్ని ఆనుకొని నిర్మించిన అన్నారం బ్యారేజి కింద బుంగ పడి నీరు లీకేజీ అవుతుంది. దీంతో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ బృందం పరిశీలించింది. వీటిని మళ్ళీ నిర్మించాలని, ప్రస్తుతం నీటి నిలువ చేయవద్దంటూ సూచించింది. ఇప్పుడు ఈ రెండు బ్యారేజ్‌లతో పాటు సుందిళ్ళ బ్యారేజిలోని నీటిని కూడా కిందికి వదులుతున్నారు.

ప్రశ్నార్థకంగా రబీ సాగు..?

16 టీఎంసీల కెపాసిటీతో కాళేశ్వరం మేడి గడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజ్, 6 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యంతో అన్నారం పార్వతి బ్యారేజ్, 3 టీఎంసీల కెపాసిటీతో సుందిళ్ళ వద్ద నిర్మించిన సరస్వతి బ్యారేజ్ నుంచి నీటిని తోడి ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లోకి డంప్ చేసి అక్కడి నుంచి నంది మేడారం చెరువు, మిడ్ మానేరు, మల్లన్న సాగర్, కేసీఆర్ నియోజకవర్గ కొండపోచమ్మ ఆకరు బసవాపూర్ వరకు ఈ కాళేశ్వరం నీటిని పంపింగ్ చేస్తున్నారు. దీనికి కేంద్ర బిందువు కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇప్పుడు ఈ ప్రాజెక్ట్‌లో 20 టీఎంసీల నీరు నిలువ ఉంది. ఇందులో నుంచి హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, మంచిర్యాల జిల్లా లోని మూడు నియోజకవర్గాలకు, రామగుండం సెగ్మెంట్‌కు మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు సప్లై చేయాల్సి ఉంది. ఉన్న 20 టీఎంసీల నీరు ఇతర అవసరాలకు పోతే ప్రాజెక్ట్‌లో ఉన్న గూడెం లిఫ్ట్ ద్వారా దండేపల్లి, లక్సెట్టిపెట్, హాజీపూర్ మండలాల్లోని 30 వేల ఎకరాలకు సాగు నీరు అందాల్సి ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీటి సామర్థ్యం 13 టీఎంసీలకు పైన వాటర్ ఉంటేనే ఈ లిఫ్ట్ నడుస్తుంది. ఇప్పుడు కింద కాళేశ్వరం నుంచి నీటిని తోడే పరిస్తితి లేదు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీరు తాగు నీరు, ఎన్టీపీసీకే సరఫరా చేసే అవకాశం ఉంది. దీంతో గూడెం ఆయకట్టు రైతులకు సాగు నీరు అందే అవకాశం లేకుండా పోయింది. ఖరీఫ్ పంటలు కోసీ రబీ పంట కోసం నారుమళ్లు సిద్ధం చేసుకోవాల్సిన సమయంలో ఆయకట్టు రైతులు అయోమయంలో పడ్డారు. గత ఏడాది కాళేశ్వరం మూడు ప్రాజెక్ట్‌లలో నీరు ఉండి ఎల్లంపల్లి ఎత్తిపోస్తున్న సమయంలోనే రబీ పంట మధ్యలోనే నీరందక సుమారు 5 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ప్రస్తుతం దిగువ ప్రాజెక్ట్‌లలో నీరు లేక, ఎల్లంపల్లి నీళ్ళు ఇతరావసరాలకు పోను ప్రస్తుతం నారు మల్లకు నీరందని పరిస్థితి నెలకొంది. దీంతో రైతుల రబీ వరి పంట ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే గూడెం లిఫ్ట్ పైపులు పగిలి ఇంకా మరమ్మత్తులు చేస్తున్నారు. అదే పూర్తి కాలేదు. ఇంకా పంటకు పూర్తి వరకు ఎలా నీరందిస్తరని రైతులు ప్రశ్నిస్తున్నారు.



కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ లో నీరు లేని పరిస్తితి.

కేసీఆర్ అనాలోచిత నిర్ణయంతో లక్షల కోట్లు నష్టం

-సంకె రవి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి



కేసీఆర్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రజల రూ.లక్షల కోట్లు గోదావరిలో కలిసి పోయాయి. నిపుణులు, మేధావులు, రైతులు, ప్రజా సంఘాలు, ఆయా పార్టీలు, ఇంజనీర్లు, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంపై ఆందోళన వ్యక్తం చేసిన కానీ ఒంటెద్దు పోకడతో ప్రాజెక్ట్ నిర్మించారు. మూడేండ్లు కాక ముందే ఇసుకలో మునిగిపోతుంది. ప్రజాధనం వృధా కావడానికి కారకుడైన కేసీఆర్ బాధ్యత వహించాలి. ఇప్పుడు ఆయన నిర్మించిన కాళేశ్వరంలోని మూడు బ్యారజీల్లో నీళ్ళు నిలపని పరిస్తితి. మంచిర్యాల జిల్లాలో 30 వేల ఎకరాలకు సాగు నీరు ఎలా అందిస్తారు. మూడు మండలాల్లో వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది.

జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-జన్నారం

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఖానాపూర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి పరచాలనే ఏకైక లక్ష్యంతో ఎన్నికల బరిలో నిలిచిన జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎస్సీ నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ అన్నారు. సోమవారం జన్నారంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతపాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధిలో వెనుకబడిన ఖానాపూర్ నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి పరచాలని ధ్యేయంతో పనిచేసే అనుభవం అంకితభావం కలిగిన అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నరు. రానున్న రోజుల్లో సిద్దిపేట, సిరిసిల్లలతో పోటీపడి నియోజకవర్గ అభివృద్ధి పనులు జరుగుతాయని, నిధుల కేటాయింపులో ప్రత్యేకస్థానం ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలుగా మనమంతా మద్దతు తెలపడే కాకుండా వారి విజయంలో భాగస్వాములు కావాలని కోరారు. అలాగే తమ సంస్థ నేతకాని మహర్ విద్యార్థి



సంఘాలు వారికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. జాన్సన్ నాయక్ గెలుపు కోసం రానున్న రోజుల్లో విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటామని, అఖండ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ విద్యార్థి సంఘం నాయకులు, మంతెన వెంకటేష్, వొల్లాల నర్సగౌడ్, గట్టు ముజ్జన్న, అల్లూరి వినోద్, గాంధోరా రవి, రూబేన్, వికాస్ రాజ్ , బోయాజ్, వంశీ, హరీష్, బన్నీ, సాయి కుమార్ పాల్గొన్నారు. 8

'కమీషన్లపై ఉన్న ప్రేమ ప్రజల మీద లేదు'



నవతెలంగాణ-మందమర్రి

బాల్క సుమన్‌కు కమిషన్లపై ఉన్న ప్రేమ ప్రజల మీద లేదని చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. మందమర్రి మండలంలో ఆదివారం నిర్వహించిన వేర్వేరు ప్రచార కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు కలిసి ప్రచారం న్విమించారు. పులిమడుగు గ్రామంలో ప్రచారానికి హాజరైన వివేక్ వెంకటస్వామికి మహిళలు యువకులు గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. పులిమడుగు గ్రామ సర్పంచ్ భూక్య మోహన్, బీఆర్ఎస్ నాయకులు భూక్య నీలయ్య, బుక్య రాజేష్ నాయక్, ఇస్లావత్ ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో వివేక్ వెంకటస్వామి, నల్లాల ఓదెలు సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ సుమన్ ఎంపీగా ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఈ గ్రామానికి చేసింది ఏం లేదని కేవలం కమిషన్లు ఎక్కడ వస్తాయో అక్కడే దృష్టి పెడుతాడని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. అనంతరం మందమర్రి మార్కెట్‌లోని సీఎస్ఐ చర్చ్‌లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, దుర్గం నరేష్, పాస్టర్లు యిర్మీయా భాస్కర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని రేపల్లెవాడ సమీపంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గందె సాయి కృష్ణ (25)అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తాండూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. కన్నెపల్లి మండలం సుర్జాపూర్ గ్రామానికి చెందిన సాయి కృష్ణ తన మోటార్ వాహనంపై ఆసిఫాబాద్ వైపుకు వెళ్తుండగా రేపల్లెవాడ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. లారీ డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్తగా నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని, మృతుని తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మృతదేహాన్ని శివ పంచనామా నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఆదివాసీ గ్రామాల్లో సమగ్రాభివృద్ధి

- ప్రచారంలో ఎమ్మెల్యే జోగు రామన్న

నవతెలంగాణ-బేల

ఆదివాసీ గిరిజన గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పోనాల, మారోతిగూడ, చాంద్‌పల్లి, చెప్రాల గ్రామాల్లో పర్యటించారు. చాంద్‌పల్లిలో గుస్సాడి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం గుస్సాడి వాయిద్యాలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలైనా గ్రామాల అభివృద్ధిని పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్‌లు ఏ మోహం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని..? ప్రశ్నించారు. ఆదివాసీలు వారి సంస్కృతి, సంప్రదాయాలను చాటేల ఉత్సవాసు నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణ వచ్చిన తరువాతనే మారుమూల గిరిజన గ్రామాల్లో మౌళిక వసతులను కల్పించామన్నారు. మూడోసారి కూడా సీఎంగా కేసీఆర్‌ను చేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరాగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ


బేలలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రావుత్ మనోహర్, జెడ్పీటీసీ అక్షిత పవార్, మండల అధ్యక్షులు ప్రమోద్ రెడ్డి, నాయకులు గంభీర్ ఠాక్రె, దేవన్న, జక్కుల మధుకర్, సతీష్ పవార్, మంగేష్ ఠాక్రె, బండి సుదర్శన్, సర్పంచ్ జంగ్‌శావ్ పాల్గొన్నారు.

కటింగ్ తీస్తూ.. ఓటేయమని అడుగుతూ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలంటూ నాయకులు పట్టణంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనిలో నాయకులు పర్యటిస్తూ ఇంటింటికి తిరిగి ఆరు గ్యారెంటీల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు గుడిపెల్లి నగేష్ ఓ సెలూన్ షాప్ లో కటింగ్ తీస్తూ చేతి గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో షేక్ నసీం, మునీర్, రూపేష్, సలీం పాల్గొన్నారు.

విస్తృతంగా మున్సిపల్ ఛైర్మెన్ ప్రచారం

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మున్సిపల్ ఛైర్మెన్ జోగు ప్రేమేందర్ విస్తృతంగా ప్రచారాన్ని చేపడుతున్నారు. నిత్యం ప్రజలలో పర్యటిస్తూ ఎమ్మెల్యే రామన్న నాయకత్వాన్ని బలపరుస్తున్నారు. ఇందులో భాగంగానే



సోమవారం పట్టణంలోని కొలిపుర, పంజేశా కాలనీలలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాల తీరును, మేనిఫెస్టోను వివరిస్తు ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళా విభాగం నాయకురాళ్లు మహిళలకు తిలకం దిద్దుతూ బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని కోరారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ప్రజలు వాటిని గుర్తించి మూడోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, నాయకులు కొండ గణేష్, రఘు, సంతోష్, బాదన్ గంగన్న పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి



- జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సంగ్వాన్

నవతెలంగాణ-సారంగాపూర్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అన్ని వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం మండలంలోని చించోలి(బి), జాం, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోని కరెంట్, ఫర్నిచర్ నీటివసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు, వృద్ధుల దివ్యాంగుల కొరకు ర్యాంపులను పరిశీలించారు. ఇందులో ఎంపీడీఓ సరోజ, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీఓ ఉన్నారు.

అదృశ్యమైన బాలుడి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని రంగశీవిని గ్రామానికి చెదనిన కార్తీక్ గౌడ్(డిన్ను)(14) బాలుడు రెండు రోజుల కింద అదృశ్యం అయ్యాడు. కాగా భైంసా నుంచి పార్డి(బి) గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న క్రషర్ మిషన్ వద్ద ఉన్న కుంటలో సోమవారం పడి విగిత జీవిగా కనిపించాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని రంగశీవిని గ్రామానికి కార్తీక్ గౌడ్ బాలుడు భైంసాలోని ప్రయివేట్ పాఠశాలలో చదువుకునేవాడు శనివారం ఉదయం సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు తిరిగి సాయంత్రం అయిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఎదురుచూసి ఇంటికి రాకపోవడంతో సోమవారం ఉదయం అటువైపు వెళ్లే వారు కుంటలో చూసే సరికి మృతదేహం కనిపించడంతో వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు వచ్చి చూసి కార్తీక్‌గా గుర్తించారు. మృతదేహన్ని చూసిన తల్లిదండ్రుల, బంధువుల రోదనలు మిన్నంటాయి.

ఎంపీగా ఏమి చేయని ఇప్పుడు అభివృద్ధి చేస్తారా..?


ప్రచారంలో వృద్ధురాలి ఆశీర్వాదం తీసుకుంటున్న అనిల్ జాదవ్

నవతెలంగాణ-తాంసి

ఎంపీగా గెలిచి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఎలాంటి అభివృద్ధి చేయని సోయం బాపురావు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి చేస్తారని ఎలా నమ్మలని బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని వామన్‌నగర్, అంబుగామ, గిరిగాం, ఆట్నంగూడా, లింబుగుడా గ్రామాల్లో మండల నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ముందుగా అంబుగాంలో కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారం ప్రారంభించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని దండారి గుస్సాడిలతో స్వాగతం పలికారు. ఆయ గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ప్రజలతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు గత ఐదు సంవత్సరాల నుండి ఎంపీగా ఉండి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కానీ ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిస్తే అభివృద్ధి చేస్తామని ప్రచారం చేస్తున్నారన్నారు. మరోసారి మోసం చేయడానికి వస్తున్న ఆయనకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి బోజారెడ్డీ, సర్పంచ్ యశ్వంత్, గజానన్, సంబుకి, కన్వీనర్ అరుణ్ కుమార్, జెడ్పీటీసీలు తాటిపెల్లి రాజు, సుధాకర్, నాయకులు శ్రీధర్ రెడ్డి, కృష్ణ, మహేందర్, గోవర్ధన్ రెడ్డి, సదానంద్, వెంకన్న పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద రూ.లక్ష నగదు సీజ్

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని టోల్‌ప్లాజా చెక్‌పోస్టు వద్ద సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. మహారాష్ట్రకు చెందిన ప్రజ్ఞ ఆనంద్ మెస్త్ర కారును తనిఖీ చేయగా రూ.లక్ష నగదు లభించినట్టు ఆయన తెలిపారు. సరైన ధృవీకరణ పత్రాలు లేకపోవడంతో డబ్బులను సీజ్ చేసి ఎఫ్ఎస్‌టీ టీంకు అప్పగించినట్టు సీఐ పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి నిబంధనల మేరకు ప్రతి వ్యక్తి రూ.50 వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ నియమావళి నిబంధనలు పాటించాలని సూచించారు. ఎన్నికల నియావళినల పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

దీపావళి వేడుకల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

దీపావళి పండగ వేడుకలను ఎమ్మెల్యే జోగు రామన్న కుటుంబ సమేతంగా ఘనంగా జరుపుకున్నారు. శాంతినగర్‌లోని తన నివాసంలో లక్ష్మీదేవికి పూజలు నిర్వహించి టపాసులు పేలుస్తూ పండగను జరుపుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి లక్ష్మీదేవికి పూజా చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి టపాసులు పెల్చి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

15న రేవంత్‌రెడ్డి సభ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నిర్మల్

ఎన్నికల ప్రచారంలో భాగంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఈ నెల 15న నిర్మల్ జిల్లా కేంద్రంలో పర్యటిస్తున్నారని నిర్మల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు తెలిపారు. తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కలెక్టరేట్ కార్యాలయ రోడ్డులో బుధవారం ఉదయం 11 గంటలకు భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. లక్ష మంది జనాలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు. సభలో పార్టీ విజయం సాధించే అంశాలపై ఆయన ప్రసంగిస్తారని తెలిపారు. సభకు నిర్మల్ నియోజకవర్గం నుంచి ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున సభలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో షాప్ దగ్ధం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

షార్ట్ సర్క్యూట్‌తో ఓ షాప్ దగ్ధమైన ఘటన జిల్లా కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగనప్పటికి దాదాపు రూ. 35 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అగ్నిమాపక శాఖ సిబ్బంది తెలిపింది. వివరాలు.. ఆదిలాబాద్ పట్టణంలోని సినిమా రోడ్‌లో సంతోష్ కుమార్‌కు చెందిన శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ షాప్‌లో ఆదివారం అర్ధరాత్రి ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్‌తో ఈ ఘటన సంభవించింది. గమనించిన స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే షాపులోని వస్తువులు, సామాగ్రి కాలిపోయాయి రూ. 35 లక్షల ఆస్తీ నష్టం జరిగినట్టు బాధితుడు తెలిపాడు.

తొమ్మిది మంది జూదరులు అరెస్ట్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మావల పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ డి. సాయినాథ్ తన సిబ్బందితో కలిసి ఆదివారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న తొమ్మిది మంది జూదరులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.23 వేల40 నగదు, 8 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-ఖానాపూర్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఖానాపూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షులు చింతపండు రవి, ఆయన సోదరుడు చింతపండు శ్రీనివాస్ పార్టీలో చేరారు. ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధే ఎజెండాగా మన ముందుకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ తమ మద్దతు అన్నారు. ఈ సందర్భంగా భూక్య జాన్సన్ నాయక్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డుకోవడానికి ఢిల్లీ జమీందార్లు వలసలుగా వస్తున్నారని అన్నారు. ఎవరు ఎక్కడి నుంచి వచ్చిన తెలంగాణ ప్రజల ఎజండా అభివృద్ధి, సంక్షేమానికే పట్టం కడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల గుండెల్లో నుంచి గులాబీ జెండాను విడదీయలేరని తెలిపారు.

గాంధారీవనంలో మార్నింగ్ వాకర్స్‌తో వివేక్



మార్నింగ్ వాకర్స్‌తో కాంగ్రెస్ అభ్యర్థి వివేక్

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాంధారీవనంలో సోమవారం చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాకర్స్‌తో చిట్ చాట్ కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు, డాక్టర్లతో ఆయన వాకింగ్ చేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, యోగ శాల, వాటర్ ఫెసిలిటీ, వాష్ రూమ్స్ కావాలని కోరారని తెలిపారు. గాంధారి వనంలో ఏమైన పనులు చేయాలంటే ఫారెస్ట్ అధికారుల అనుమతి అవసరమని, ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రవీంద్రఖని రైల్వే స్టేషన్లో ఆజ్నీ ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్ కావాలని, అధికారులతో మాట్లాడి సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. గాంధారి వనం పక్కనే ఉన్న రైల్వే పట్టాలు చూస్తే తెలంగాణ ఉద్యమం గుర్తుకువస్తుందని గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను సుమన్ బెదిరిస్తున్నట్లు తెలిసిందని సుమన్ అవినీతిని చూసి తండ్రి లాంటి కేసీఆర్ బట్టలిప్పి కొట్టే రోజులు వస్తాయని అన్నారు. అదేవిధంగా ఆదివారం రామకృష్ణాపూర్‌లోని పులిమడుగు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలుతో కలిసి రోడ్ షో నిర్వహించారు.

కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని ఎస్‌సీకేఎస్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేసారు. మందమర్రి ఏరియాలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించక పోవడంతో పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల 7వ తేదీన వేతనాలు చెల్లించాలని సర్క్యూలర్ ఉన్నా అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు వెంటనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యమాలు చేపడుతామని స్పష్టం చేశారు.

నూతన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షునిగా సుదర్శన్

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ నూతన పట్టణ అధ్యక్షుడిగా మాజీ జడ్పీటీసీ, ప్రస్తుత కోఆప్షన్ సభ్యులు సుదర్శన్ గౌడ్‌ను, యువజన విభాగం అధ్యక్షునిగా లడ్డు రాకేష్‌ను సోమవారం బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ నియమించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సమిష్టితో పని చేసి చెన్నూరులో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించిన పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, యువజన అధ్యక్షులు లడ్డు రాకేష్‌లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పజెప్పిన సుమన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు నిరంతర కృషి చేస్తామని తెలిపారు. కార్యకర్తలు, నాయకులను మమేకం చేస్తూ బలోపేతం కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌ఛార్జి గాండ్ల సమ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.



జిల్లాకు సాధారణ ఎన్నికల పరిశీలకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సాధారణ, పోలీస్, వ్యయ, పరిశీలకులను నియామించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల సాధారణ, వ్యవ, పోలీసు పరిశీలకులు గణేష్ బాపురావు పాటిల్, ప్రద్యుమ్న్ రాంరావ్ జుంలే అశోక్ గోయల్‌లను నియామించినట్లు తెలిపారు. వీరిని పెన్‌గంగా, పోలీస్ విశ్రాంతి భవనాల్లో కలిసి ఎన్నికల సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. సాధారణ పరిశీలకులు 8143876384, వ్యయ 8143876383, పోలీస్ 7067513944 నంబర్‌లకు సంప్రదించవచ్చున్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేశాం

నవతెలంగాణ-జైనథ్

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని కౌట, సాంగ్వి, పెండల్‌వాడ, సవాపూర్, ఆకూర్ల, బాలాపూర్ గ్రామాల్లో తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. గ్రామాలకు వచ్చిన ఆయనకు మంగళహారతులు, పూలవర్షం కురిపించి అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్, మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

జన్నారంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-జన్నారం

ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జుకు మద్దతుగా సోమవారం మండలంలోని పైడిపల్లి, పుట్టిగూడ, చర్లపల్లి గ్రామాలలో కాంగ్రెస్ మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్‌ని అధిక మెజారిటీతో గెలిపించు కోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు సయ్యద్ ఫసిపుల్లా, ముత్యం రాజన్న, మండల ఉపాధ్యక్షుడు గాజుల సత్తన్న, మండల కార్యదర్శి లకావత్ తిరుపతి, వార్డ్ మెంబర్ గంగన్న యాదవ్, వెడ్మ నందు పటేల్, దుర్గం శంకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కాసిపేట

బెల్లంపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత పేర్కొన్నారు. సోమవారం కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప్, వడ్డెర కాలనీ గ్రామస్తులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామస్తుల సమస్యలు తెలుసుకొని వారితో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ వెంకటేష్ నేత మాట్లాడుతూ అనేక పథకాలు అమలు చేసుకోవడంతో పాటు గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వందని అన్నారు. మరో సారి మద్దతు తెలిపి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధితో పాటు రెట్టింపు సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లె చంద్రయ్య, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, మదన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన

నవతెలంగాణ-సారంగాపూర్

కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన సాధ్యమని కాంగ్రెస్ నాయకురాలు మాధురి అన్నారు. సోమవారం మండలంలోని ధని, జామ్ గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ఓటర్లకు వివరంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ అందించడం జరిగిందని గుర్తుకు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీహరిరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి బొల్లోజి నర్సయ్య, నాయకులు సురేందర్, ఎంపీటీసీ వెంకటరమణరెడ్డి, ముత్యంరెడ్డి, ఆలూరు రాజు, ప్రకాష్, సలీమ్, నహీం, లింగారెడ్డి, గుంటూరు నవీన్, మహేష్, మహేందర్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌ని ఆదరించాలి

నవతెలంగాణ-ముథోల్

కాంగ్రెస్‌ని ఆదరించాలని ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరావు పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని రాంటెక్, మచ్కల్, ముద్గల్, తరోడ, చించాల, వెంకటాపురం, ఎడ్‌బిడ్, ఎడ్‌బిడ్ తండ, చింతకుంట తండతో పాటు ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన హయాంలో ముథోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల స్కీమ్‌లను అమలు చేస్తామన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి అగ్గిమల్ల గణేష్ అన్నారు. సోమవారం మండలంలోని భీంసరి, జందాపూర్ గ్రామాల్లో గడపగడప ప్రచారం చేశారు. జందాపూర్‌లో దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చి ప్రచారం చేశారు. 75 సంవత్సరాల నుంచి బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రజల కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని గణేష్ అన్నారు. బడుగు బలహీన వర్గాల రాజ్యం రావాలంటే టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీంసరి ఎంపీటీసీ బిక్కి గంగాధర్, బరుకుంటి పాల్గొన్నారు.

మూడు నామినేషన్‌లు తిరస్కరణ

నవతెలంగాణ-ముథోల్

ముథోల్ అసెంబ్లీ స్థానానికి వేసిన నామినేషన్‌లో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కోమల్‌రెడ్డి సోమవారం తెలిపారు. 23 మంది అభ్యర్థులు 38సెట్లు నామినేషన్ వేశారు. దీంతో అభ్యర్థుల నామినేషన్‌లను అభ్యర్థుల సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నామినేషన్‌లను పరిశీలించారు. అయితే ఇందులో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి కాలేవారు సూర్యనారాయణ, ఆల్ ఇండియా డెమొక్రటిక్ రిఫార్మర్స్ పార్టీ అభ్యర్థి భూపతిరెడ్డి సింగిరెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి అఖిలేష్ పటేల్, నామినేషన్‌లను తిరస్కరణకు గురైనట్టు ఆయన తెలిపారు. మంగళవారం వరకు ఉపసంహరణకు అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మిగిలిన నామినేషన్లకు ఎన్నికలు జరుగుతాయన్నారు.

ప్రచారాలను అడ్డుకుంటే చర్యలు

నవతెలంగాణ-జైనథ్

ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓతో అనుమతులు తీసుకొని ప్రచారం చేస్తున్న పార్టీలను ఇతర పార్టీల నాయకులు అడ్డుకుంటే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై పుష్పోత్తం అన్నారు. బేల మండలంలోని చెప్రాల గ్రామంలో రెచ్చగొట్టే విధంగా ప్రసంగం చేసిన, అడ్డుకున్న మరో పార్టీ నాయకులపై కేసులు చేసినట్టు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తే, చట్టరీత్యా కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. ప్రచార అనుమతులను కూడా రద్దు చేస్తామని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఈ నెల 30న నిర్వహించనున్న సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై శ్రీకాంత్ కోరారు. సోమవారం మండలంలోని బోరిగాం, వడ్డేపల్లి గ్రామాల్లో సీఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్స్, పోలీస్ సిబ్బంది, బీఎస్ఎఫ్ జవాన్లతో కవాతు నిర్వహించారు. భయందోళనలు వీడి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొని, శాంతియుత వాతావరణానికి సహకరించాలని సీఐ నవీన్ కుమార్ అన్నారు. భద్రత పరంగా చర్యలు ఉన్నాయన్నారు.